గ్రూపు- 1 - 3 నుండి 6 సంవత్సరాలు చిట్టి పాట్టి పాటలు

1. ఒప్పుల కుప్ప

ఒప్పుల కుప్ప
ఒయ్యారి భామ
సన్న బియ్యం
చాయ పప్పు
చిన్నమువ్వ
సన్నగాజు
కొబ్బరి కోరు
పాకం పప్పు
గూట్లో రూపాయి
గుటుక్కు మన్నాయి

2. వారములు

ఆదివార ము నాడు అరటి మొలచినది
సోమవార ము నాడు సుదివేసి పెరిగినది
మంగలవార ము నాడు మూరాకి తొడిగినది
బుధవార ము నాడు పొత్తిగెల వేసినది
గురువార ము నాడు గుబురుగా దాగినది
శుక్రవార ము నాడు చూడగా పండినది
శనివార ము నాడు చక చకా గెలకోసి
అందరికి పంచితి మి అరటి అత్త ములు

3. చెమ్మ చెక్క

చె మ్మ చె క్క - చారడేసి మొగ్గ
అట్లు పోయం గ - ఆర గించం గ

ముత్యాల చె మ్మచె క్క - రంగులేయం గ
రత్నాల చె మ్మచె క్క - రంగులేయం గ

పగడాల చె మ్మచె క్క - పందిరేయం గ
పందిట్లో రా మయ్య - పెండ్లి సేయం గ

సీత మ్మ సిగంత - సిందు పోవం గ
చూసి వత్తం రండి - పూలేసి వత్తము రండి

4. వరిచేలు పండాలి

వానల్లు కురవాలి - వానదే ముడా
వరిచేలు పండాలి - వానదే ముడా
నల్లని మేఘాలు - వానదే ముడా
చలగా కురవాలి - వానదే ముడా

మావూరి చెరువంత - వానదే ముడా
ముంచెత్తి పోవాలి - వానదే ముడా
కప్పలకు పెండ్లిండు - వానదే ముడా
గొప్పగా చెస్తాము - వానదే ముడా
పచ్చగా చేలంత - వానదే ముడా
పంటల్లు పండాలి - వానదే ముడా
వానల్లు కురవాలి - వానదే ముడా
వరిచేలు పండాలి - వానదే ముడా

5. బావా ! బావా ! పన్నీరు

బావా! బావా! పన్నీరు
బావను పట్టుకు తన్నేరు
వీధి వీధి తిప్పేరు
వీనెడు గంధం పూసేరు

బావని గుంజకు కట్టేరు
చప్పేడి గుద్దులు గుదేరు
పట్టి మంచం వేసేరు
పాతిక గుదులు గుదేరు
నులక మంచం వేసేరు
నూరు గుద్దులు గుదేరు

6. ఏనుగమ్మ ఏనుగు

ఏనుగ మ్మ ఏనుగు
ఏ వూరెళ్లిందేనుగు
మంచినీళ్ళు తాగిందేనుగు
ఏనుగ మ్మ ఏనుగు
ఏనుగు ఏనుగు వల్లన
ఈనుగు కొమ్ములు తెల్లన
ఏనుగు మీద రాముడు
ఎంతో చక్కని దేముడు

7. కాళ్ళా గజా కంకాలమ్మా

కాళ్ళా గజా కంకాలమ్మా
వేగు చుక్క పెలగ మొగ
మొగ కాదు, మోదుగ నీరు
నీరు కాదు నిమ్మల బావి
బావి కాదు బచ్చలి పండు
పండు కాదు పాపాయి కాలు
కాలు తీసి పక్కన పెట్టు

8. ఆటకు పిలుపు !!

పిల్లలారా రండి
పిడికెడు బియ్యం తెండి
ఆడుకుందాం రండి
అట్ట ముక్కలు తెండి
శీలశీల బండి
చిత్రమైన బండి
క్రొత్త గుర్రాల బండి
కొనుక్కుందాం రండి

9. ఆడుదాం - పాడుదాం !!

ఆడుదాం పాడుదాం
అలరెంతో చేయుదాం
గెంతుదాం దూకుదాం
గమ్మత్తుగా చేయుదాం
కుందుదాం కూలుదాం
గుంజనాలు తీయుదాం
పరుగుదాం పట్టుదాం
గుంజీ కాయ గుంజుదాం

10. ఎందుకు ?

ఎండలు కాసేదెందుకురా?
వానలు కురిసేటందుకురా
వానలు కురిసేదెందుకురా?
చెరువులు నిండేటందుకురా
చెరువులు నిండేదెందుకురా?
పంటలు పండేటందుకురా
పంటలు పండేదెందుకురా?
ప్రజలు బ్రతికేటందుకురా
ప్రజలు బ్రతికేదెందుకురా?
స్వామిని కొలిచేటందుకురా
స్వామిని కొలిచేదెందుకురా?
ప్రజలను బ్రోచెటందుకురా